www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com　అక్షరనిజం నగరనిజం　తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 26 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 19,ఆదివారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 26 | Rangareddy | Editor : Yela Purushotham | 19,Sunday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562

Email Id : nagaranijam@gmail.com

Website : www.nagaranijam.com

# నగరనిజం

# జిల్లా అనుబంధం


## శంషాబాద్ మండలంలో జనగణనకు శ్రీకారం

**కేంద్రం ఆదేశాల మేరకు జనగణన ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు**

**శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్, టిప్ టి తాసిల్దార్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో ఫేజ్ -1 ఉపాధ్యాయ బృందానికి శిక్షణ**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 18(నగరనిజం ప్రతినిధి):దేశవ్యాప్తంగా అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జనగణనకు అధికారులు నడుంబిగించారు. జన గణన - 2027 కై కేంద్రం ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జనగణలకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా జన గణనలో పాల్గొనే ఉపాధ్యాయులకు శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ , డిప్యూటీ తహసిల్దార్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు శిక్షణ తరగతులు నిర్వహించారు. జన గణన చేపట్టే ఫేజ్ -1 ఉపాధ్యాయుల బృందానికి మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో రవీందర్ దత్, డిప్యూటీ ఎమ్మార్వో వాణి రెడ్డి ప్రకటించారు. తొలి రోజున నిర్వహించిన శిక్షణ తరగతుల్లో జనగణన యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులకు వివరించారు ఎమ్మార్వో రవీందర్ దత్. జిల్లా, రాష్ట్రస్థాయిలోనే కాకుండా కేంద్ర స్థాయిలో ప్రభుత్వ పాలసీల రూపకల్పన, ప్రభుత్వ పథకాల అమలు కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి జన గణన ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. జనగణన చేపట్టే ఉపాధ్యాయులు ఎక్కడ కూడా ఎలాంటి పొరపాటుకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించాలని ఎమ్మార్వో రవీందర్ దత్ సూచించారు. జన గణన చేపట్టే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని డిప్యూటీ ఎమ్మార్వో వాణి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. జన గణన కోసం క్షేత్రస్థాయిలో ఉన్న జీపీఓ లు, పంచాయతీ కార్యదర్శుల సేవలను ఉపయోగించుకోవాలని ఆమె ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం గణాంక అధికారిని శ్రీవాణి, మాస్టర్ ట్రైనర్లు కృష్ణారెడ్డి, భాస్కర్ తో పాటు మండల ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సమవర్ధన్ 2026 జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్ కార్యక్రమాలు








నాదర్గుల్ డివిజన్ ఏప్రిల్ 18 (నగరనిజం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్లోని నాదర్గుల్లో మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో (అటాన మాస్ ) సమవర్ధన్ 2026 జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్ విజయ వంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఫైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ ఎస్పీ సైబర్ క్రైమ్ శ్రీమతి బి సాయి శ్రీ పాల వారితోపాటు జెపి మోర్గాన్ ఛేజ్ ఢకో. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ సాయి కుమార్ అటిల్లి మరియు న్యూక్లియస్ విజన్: ఐబీసీ మీడియా అండ్ జింక్ సహవ్యస్థాపకులు శ్రీ అభిషేక్ పిట్టి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. సాయిశ్రీ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల ప్రభావాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఆన్లైన్ వేదికలను ఉపయోగించేటప్పుడు విద్యార్థులు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని వారు తెలియజేశారు. విద్యార్థులు తమ వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుకోవాలని బలమైన పాస్వర్డ్ లను ఉపయోగించాలని అనుమానాస్పద లింకులకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఎవి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండో రోజు జరిగిన జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్ సమవర్ధన్ 2026 కార్యక్రమాన్ని నిర్వహించిన ప లు సాంకేతిక, వృత్తిపరమైన కార్యక్రమాల విజయవంతమైన ముగింపు సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థల నుండి విశిష్ట అతిథులు అధ్యాపక బృందం పాల్గొన్న వారి సమక్షంలో ముగింపు వేడుక జరిగింది. హ్యాకథానులు, టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్లు, ప్రాజెక్టు ఎగ్జిబిషన్లు, కోడింగ్ పోటీలు, రోబోటిక్స్ ఈవెంట్లు, వర్క్ షాప్లు, నైపుణ్యాభివృద్ధి శేషన్లు తో సహా పలురకాల ఈవెంట్లలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ముగింపు వేడుకలలో వివిధ ఈవెంట్ల విజేతలను సన్మానించి వారి అత్యుత్తమ ప్రదర్శనకు గుర్తింపుగా సర్టిఫికెట్లు బహుమతులు పంపిణీ చేశారు. ఏం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కామేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహ బృందాన్ని అభినందించారు. వారు మాట్లాడుతూ ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించడంలో విద్యార్థులను భవిష్యత్తు వృత్తిపరమైన సవాళ్ల సిద్ధం చేయడంలో ఇటువంటి వేదికల ప్రాముఖ్యతను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయడంలో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని అధ్యాపక బృందం యొక్క నిరంతర సహకారాన్ని నిర్వాహకులు అభినందించారు. ఈ టెస్ట్ విజ్ఞానాన్ని పంచుకోవడానికి వివిధ రంగాల మధ్య సహకారానికి పరిశ్రమ విద్యాసంస్థల పరస్పర సహకారానికి ఒక ఉద్దే జకరమైన వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి సంధ్య డాక్టర్ డి శిరీష విజయవంతంగా సమన్వయం చేశారు. సమవర్తన 2026 సజావుగా నిర్వహించడంలో వారి కృషి నాయకత్వం కీలకపాత్ర పోషించాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్త ఫ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ డైమండ్స్ షో రూమ్‌లో ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభం





ఖమ్మం : (నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 18,ఖమ్మం మలబార్ గోల్డ్ డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ ను మేయర్ పునుకొల్లు నీరజ , కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ , డాక్టర్ రాధిక , డాక్టర్ కూరపాటి ప్రీతి మరియు కస్టమర్ అంచుమల్ల స్వర్ణ , శ్రావ్య లు ప్రారంభించారు . ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు , వివాహం మరియు పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు , "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకునే విధంగా ఉన్నాయన్నారు . "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు . ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ ఖమ్మంలో 17 ఏప్రిల్ నుండి 20 ఏప్రిల్ వరకు ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ షో ప్రదర్శించబడతాయన్నారు . మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది . ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి , ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు , వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ , నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుయిడ్ బంగారం , అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ , నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ , జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎం.విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాడ్ , స్టోర్ మేనేజర్ కిషన్ రావు , అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , మార్కెటింగ్ ఇంచార్జి రుద్ర రామకృష్ణ పాల్గొన్నారు .

## ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

**ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న మానవతా వైద్యుడు**

**"అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా కలెక్టర్ అనుదీప్ మార్గదర్శం మాకు ఆదర్శం డాక్టర్ రాజశేఖర్ గౌడ్**





ఖమ్మం: (నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 18,నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్తున్నడి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి, పరిస్థితితీవ్రంగా ఉన్నట్లుగుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే తగిన మరియు మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం మరియు సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా నిన్న గౌరవనీయ జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన విలువైన సూచనలు మరియు మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు.

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ అడ్డుగోడ?

**నేలకొండపల్లిలో బీజేపీ ఆగ్రహ జ్వాలలు**
**పొట్టి శ్రీరాములు సెంటర్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం అడ్డుకున్న పోలీసులు**
**మహిళల హక్కులను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపాటు**





ఖమ్మం :(నగర నిజం బ్యూరో)ఏప్రిల్ 18,నేలకొండపల్లి మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా బిల్లును అడ్డుకోవడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు నేలకొండపల్లిలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయబోగా పోలీసులు అడ్డుకోవటంతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు నున్నా రవికుమార్ మాట్లాడుతూ, దేశ జనాభాలో సగభాగమైన మహిళలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ అడ్డుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మహిళల అభివృద్ధి, సాధికారతపై పెద్ద పెద్ద మాటలు చెప్పే కాంగ్రెస్, అసలు సమయంలో మాత్రం మహిళల హక్కులకు విరుద్ధంగా వ్యవహరించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మహిళల ఆశయాలను నీరుగార్చిందని తీవ్రంగా దుయ్యబట్టారు. దశాబ్దాలుగా మహిళలు పోరాడుతున్న రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ మహిళల మనోభావాలను దెబ్బతీసిందని పేర్కొన్నారు. మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అదే మహిళల హక్కులను నిర్లక్ష్యం చేయడం అత్యంత దురదృష్టకరమని, ఈ వైఖరిని దేశవ్యాప్తంగా మహిళలు ఖండిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మహిళల గౌరవం, సమాన హక్కుల కోసం బీజేపీ కట్టుబడి ఉందని, అన్ని పక్షాలను ఏకం చేసి మహిళా బిల్లును తప్పనిసరిగా ఆమోదింపజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ తో పాటుగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

**మహిళా లోకానికి 33% రిజర్వేషన్లు ఒక గొప్ప వరం**
**తాండూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బంటారం లావణ్య భద్రేశ్వర్**



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 18 :బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టడం దేశ చరిత్రలో చారిత్రాత్మకమని తాండూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బంటారం లావణ్య భద్రేశ్వర్ అన్నారు. బిజెపి పార్టీ శ్రేణులుపార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళల 33% రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కేంద్ర ప్రతిపక్ష కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మహిళల పట్ల గౌరవం లేదని, మహిళల 33 శాతం రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కేంద్రంలో ప్రతిపక్ష కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళల సాధికారతకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడటం అనేది దురదృష్టకరమని పేర్కొన్నారు. మహిళల హక్కులను కాపాడే విషయంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అయితే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం విరుద్ధ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## చిన్నారి వైద్యానికి వెస్సో ట్రస్ట్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం



హైద్రాబాద్ ఏప్రిల్ 18 (నగరనిజం న్యూస్ ):రాయలపాడు గ్రామం, రావులపాలెం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నివాసి శ్రీ ర్యాలి వెంకటేశ్వర్లు (40) వృత్తి రీత్యా కార్పెంటర్. ఆయన కు ముగ్గురు కుమార్తెలు మరియు ఒక కుమారుడు. కుటుంబం మొత్తం ఆయన సంపాదన పై ఆధారపడి జీవిస్తోంది. దురదృష్టవశాత్తు, ఆయన మూడవ కుమార్తె చి.మోక్ష శ్రీవల్లి (5) తీవ్రమైన హృదయ వ్యాధి అనగా గుండె లో రంధ్రం తో బాధ పడుతోంది. ప్రస్తుతం పాప తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) లో చికిత్స పొందుతోంది. డాక్టర్లు అత్యవసరంగా గుండె ఆపరేషన్ చేయాలని సూచించారు, దీనికి సుమారు నాలుగు లక్షలు ఖర్చు అవుతుంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2,39,000 రూపాయలు మంజూరు అయినప్పటికీ, రోజువారీ వేతనానికి పని చేసే తండ్రికి మిగిలిన ఖర్చును భరించే ఆర్థిక పరిస్థితి లేదు! అందువలన, వెస్సో ట్రస్ట్‌ను సంప్రదించి, తన కుమార్తె ప్రాణ రక్షణ కొరకు ఆర్థిక సహాయం అందించమని ట్రస్ట్ ను కోరారు. స్పందించినట వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో లక్ష రూపాయల ఐదు వేల నిధి సేకరించి, హైదరాబాద్ సిసిఎస్ ఈవోడబ్ల్యూ ఎసిపి కె ఎం కిరణ్ కుమార్ చేతుల మీదుగా చెక్కు ను బషీర్ బాగ్ లో లబ్ధిదారు బంధువైన శ్యామ్ కుమార్ కు అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో వెస్సో అధ్యక్షులు బంగారు తాతారావు తో పాటు విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ కోశాధికారి మరియు విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ సెక్రెటరీ పండూరు వి ఆర్ కె ప్రసాద్, బి జె ఎం సి తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ నాగార్జున వి వి నాగోజు, సినీ డైరెక్టర్ శ్రీరామోజు రామ్ కుమార్, మారోజు నరసింహ చారి, ఉపేంద్ర చారి, అడ్వకేట్ కోసూరి రామచంద్ర పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో మానవతా కార్యక్రమం నిర్వహణ

**క్యాన్సర్ బాధితుడికి సీఎం సహాయ నిధి నుండి 1.20 లక్షల చెక్కు అందజేత**
**తూముకుంట నర్సారెడ్డి కృషితో సహాయం**
**డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి చేతుల మీదుగా చెక్కు అందజేత**
**ప్రజాసేవలో నాయకుల నిబద్ధతకు నిదర్శనం**



మెదక్ బ్యూరో :నగర నిజం :తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో మానవతా కార్యక్రమం జరిగింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ తూముకుంట నర్సారెడ్డి గారి కృషితో, తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 5వ వార్డు నివాసి బోడిగా నరేందర్ గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1,20,000/- చెక్కును అందజేశారు. ఈ చెక్కును సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీ ఆంక్ష రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సహాయం బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగించడమే కాకుండా, ప్రజాసేవ పట్ల నాయకుల నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ చైర్మన్ శ్రీ పల్లెర్ల రవీ సెట్ గారు, 15వ వార్డ్ కౌన్సిలర్ కోడిప్యాక నారాయణ గుప్త , 12వ వార్డ్ కౌన్సిలర్ రాముని నాగరాజు గౌడ్ , 16వ వార్డ్ కౌన్సిలర్ బొడ్డు జోష్న వేణు , కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్, చిట్టిమిల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకలకు ముస్తాబైన పేరూర్ హైస్కూల్




ఏప్రిల్ 18 (నగర నిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలం,జెడ్పిహెచ్ఎస్ పేరూరు పాఠశాల 1950 అకాడమిక్ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సరంతో 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని విలేకరుల సమావేశంలో పూర్వ విద్యార్థులు తెలిపారు. సమీప పెద్ద గ్రామాలైన దేవరకద్ర, కౌకుంట్ల కంటే ముందుగానే పేరూరులో హైస్కూల్లో ఏర్పాటు చేశారు. 1963 ,64 లో మొదటి హెచ్ ఎస్ సి బ్యాచ్ తో మొదలవగా, ఈ సంవత్సరం అకాడమిక్ ఇయర్ వరకు హెచ్ ఎస్ సి ,ఎస్ఎస్సి మొత్తం 63 బ్యాచ్లు చదువు పూర్తి చేసుకున్నారు. దాదాపు 3500 మంది పూర్వ విద్యార్థులు చదువు పూర్తిచేసుకుని వేడుకలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పది నెలలుగా కష్టపడి అన్ని బ్యాచులు సమన్వయం చేసుకొని ఈ సంవత్సరం వజ్రోత్సవ వేడుకలు ఏప్రిల్ 19వ తేదీన నిర్వహించాలని నిర్ణయించాము. 75 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులందరినీ ఆహ్వానించామని ,దాదాపుగా 150 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం ప్రభాత భేరి తో మొదలై, 9 గంటలకు పూర్వ విద్యార్థులందరం ప్రేయర్ కూడా చేస్తామని, పెంటయ్య అనే పిఈటి టీచర్ డ్రిల్ చేయిస్తాడని, 9:30 నిమిషాలకు పూర్వ ఉపాధ్యాయులందరినీ పూలతో స్వాగతం పలుకుతూ స్టేజి వరకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డిని, కలెక్టర్ ను ఆహ్వానించామని వారితోపాటు దేవరకద్ర సిఐ, ఎస్సై, డిఇఓ, ఎంఈఓ, ఎమ్మార్వో తదితర అధికారులందరినీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అనంతరం సిఐ రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులందరూ హాజరై దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణ, ఎస్సై నాగన్న, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, ఆర్ సి శ్రీను, ఖలీల్, సిహెచ్ రామచందర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణనను పకడ్బందీగా నిర్వహించాలి

**మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 18:మే 11 నుండి జరిగే జనాభా లెక్కల్లో భాగంగా ఇండ్ల గణనను పకడ్బందీగా నిర్వహించాలని తాండూర్ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి కోరారు. తాండూర్ మున్సిపల్ కార్యాలయంలోని నిర్వహించిన మీటింగ్ హాల్లో శనివారం జనాభా గణన ఎన్యూమారేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సూపర్వైజర్లు తమ తమ పరిధిలో ఎప్పటికప్పుడు పరిశీలించి తప్పులు జరగకుండా చూడాలని కోరారు. జనాభా గణాలకు సంబంధించిన మార్గదర్శకాలను అందరూ తప్పక చదివి మార్గదర్శకాలు అనుగుణంగా ఇండ్ల చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ కుల గణన లెక్కల నివేదిక అబద్ధాల పుట్ట

**మాల మహానాడు తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులు బి.కృష్ణ కుమార్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 18:తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన నివేదిక పూర్తిగా తప్పుల తడకగా ఉందని, ఇది మాల సామాజిక వర్గ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉందని మాల మహానాడు తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులు బి. కృష్ణ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమాల కులం, 26 ఉపకులాల జనాభా తగ్గింపుపై ఆగ్రహం 2011 జనాభా లెక్కల ప్రకారం ఉపకులాలతో కలిపి వర్గీకరణ విషయంలో మాల, మాలఉపకులాల జనాభా, అదేవిధంగా కేవలం వర్గీకరణ విషయంలో షమీ అక్తర్ విడుదల చేసిన సందర్భంగా మాల కులం సింగిల్ జనాభా 15,27,143 చూపెట్టడం, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సర్వే ప్రకారం 14,69,463 గా తగ్గిచ్చి చూపెట్టడం ఎంతవరకు సమంజసమని, అలాగే అన్ని కులాల జనాభా పెరిగితే కేవలం మాల కులం యొక్క జనాభాను తగ్గించి చూపెట్టడం చేస్తేఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు ఎంత అన్యాయం చేస్తుందో అర్థమౌతుంది.అదే విధంగా మాల ఉప కులం ఐన మాదాసి కురవ జనాభా వర్గీకరణ చేసినప్పుడు 3,707గా చూపెట్టడం జరిగింది. ఇప్పుడు 53,367గా చూపెట్టడం జరిగింది. ఇది వాస్తవంగా జనాభా పెరిగింది.కానీ మాల, మాల అనుబంధ 26 కులాలను వేరు చేసి కేవలం మాల కులం యొక్క జనాభాను 14,71,514గా చూపెట్టడం, మళ్ళీ షెడ్యుల్డ్ క్యాస్ట్ లో ఉన్న కులాలను గందరగోళంలో పడేయడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు.17,68,062 గా ఉన్న మాలల జనాభా, 15 ఏళ్ల తర్వాత పెరగాల్సింది పోయి ఎలా తగ్గుతుందని వారు ప్రశ్నించారు. గడిచిన కాలంలో జనాభా కనీసం 20 లక్షలు జనాభా దాటాల్సి ఉండగా, ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి చూపారని ఆరోపించారు.

**ఉపకులాల విభజన కుట్ర:**బేడా బుడగ జంగాలు, మాల సాలె, నేతకాని, మహర్, మదాసి, మాల దాసరి, బేగరి వంటి మాల అనుబంధ ఉపకులాలను మాలల నుండి వేరు చేసి చూపడం ద్వారా మాల సామాజిక వర్గ బలాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

**సర్వేలో వైఫల్యాలు:**అనేక గ్రామాల్లో ఎన్యుమరేటర్లు అసలు సర్వే చేయలేదని, ప్రతిపక్ష నేతలు చెప్పిన కూడా మళ్ళీ అవకాశం ఇవ్వకుండా, చాలా కుటుంబాల దగ్గరికి వెళ్లకుండానే డేటా ఎంట్రీ సెంటర్లలో తప్పుడు వివరాలు నమోదు చేశారని ఆరోపించారు.

**రాజకీయ వివక్ష:**రెడ్డి సామాజిక వర్గం జనాభాను పెంచి చూపుతూ, మాలల జనాభాను తగ్గించడం వెనుక సామాజిక, రాజకీయ, విద్యా మరియు ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసే కుట్ర ఉందని వారు హెచ్చరించారు.ఎస్సీ వర్గీకరణను సమర్థించుకోవడానికే ప్రభుత్వం ఈ దొంగ లెక్కలను సృష్టించిందని విమర్శించారు.

**భవిష్యత్ కార్యాచరణ:**"రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలలను తుడిచిపెట్టాలని చూస్తే, మాలల పంతమే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంతం అవుతుంది" ఈ సందర్భంగా హెచ్చరించారు.రాబోయే కేంద్ర ప్రభుత్వ జనగణనలో మాలలందరూ చురుగ్గా పాల్గొని మన కులాన్ని స్పష్టంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తక్షణమే ఈ తప్పుడు రిపోర్ట్‌ను వెనక్కి తీసుకుని, పారదర్శకమైన గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షములో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున్న పోరాటం చేస్తామని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాములు, శేఖర్, ప్రధాన కార్యదర్శి గోవిందప్ప, సలహాదారులు మల్లప్ప, నర్సింలు, లాలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై ప్రజల్లో సామాజిక చైతన్యం రావాలి ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్

**శంషాబాద్ -రాళ్లగూడ రోడ్డులో వినూత్న రీతిలో అరైవ్ అలైవ్**

**రోడ్డు భద్రతా నియమాలు పాటించాలంటూ వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసిన ట్రాఫిక్ పోలీసులు**

**జీరో ఎన్ఫోర్స్మెంట్ డే గా అరైవ్ అలైవ్**

**క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో పాటు సాధారణ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై సీఐ ప్రమోద్ కుమార్ అవగాహన**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 18(నగరనిజం ప్రతినిధి):రోడ్డు భద్రతా నియమాల పై ప్రజలు సామాజిక చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.ప్రమోద్ కుమార్ అభిప్రాయపడ్డారు.వాహనదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ భద్రతతో కూడిన ప్రయాణాలు చేయాలని, తద్వారా క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సీఐ ప్రమోద్ కుమార్ వాహనదారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీ నుండి 18వ తేదీ (శనివారం) వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులను చైతన్యవంతులను చేయడానికి గడిచిన ఆరు రోజులుగా ట్రాఫిక్ పోలీసులు రేయింబవళ్లు శ్రమించారు. శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం పర్యవేక్షణ,ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు,సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులు, సాధారణ ప్రజానీకానికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తూ వచ్చారు. ఈ మేరకు శనివారం నాడు శంషాబాద్ – రాళ్లగూడ రోడ్డులో సీఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీరో ఎన్ఫోర్స్మెంట్ డే అనే నినాదంతో క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో పాటు సాధారణ ప్రజానీకానికి గులాబీ పువ్వులు పంచి పెడుతూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ భద్రతా నియమాలను పాటించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తో పాటు సీట్ బెల్ట్ ధరించాలని సీఐ ప్రమోద్ కుమార్ సూచించారు. అదేవిధంగా రాంగ్ రూటు ప్రయాణాలు మానుకోవాలని, రాంగ్ రూటు ప్రయాణాల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి అందరూ అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాల బారిన పడి అవిటి వాళ్ళు అవుతున్నారని ఆయన గుర్తు చేశారు. హత్యల వల్ల చనిపోయే వారి కంటే రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్న వారి సంఖ్య రోజు రోజుకూ అధికమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో సామాజిక చైతన్యం వస్తేనే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చునని.సీఐ ప్రమోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఖచ్చితంగా జైలుకు వెళ్తారని ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. ప్రజల్లో సామాజిక చైతన్యం తేవడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ అనే నినాదంతో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతోందని సీఐ ప్రమోద్ కుమార్ వెల్లడించారు.



# బీసీ మహిళలకు సబ్ కోటా సాధనకు దీక్ష విరమణ ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరిక





ఎల్బీనగర్, ఏప్రిల్ 18 (నగర నిజం): మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు న్యాయమైన వాటా కల్పించాలనే డిమాండ్‌తో మహిళ జేఏసీ చైర్మన్ మట్టా జయంతి గౌడ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు ముగింపు పలికారు. ప్రముఖ బీసీ మేధావి వి.జి.ఆర్ నారగోని, జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ పూలే ఆమెకు నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర శ్రీహరి గౌడ్ సహా పలువురు బీసీ, సామాజిక, రాజకీయ సంస్థల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ, మట్టా జయంతి గౌడ్ ఐదు రోజులుగా కొనసాగించిన నిరాహార దీక్ష ఆమె ఆరోగ్యంపై ప్రభావం చూపినప్పటికీ, బీసీ మహిళల హక్కుల కోసం ఆమె చూపిన నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. ఈ పోరాటం వ్యక్తిగతం కాదని, దేశవ్యాప్తంగా కోట్లాది బీసీ మహిళల గౌరవం, హక్కుల సాధన కోసం జరుగుతున్న సామాజిక ఉద్యమమని తెలిపారు. మహిళా రిజర్వేషన్ల బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా లేకపోవడం తీవ్రమైన అన్యాయం అని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకపై నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి, బీసీ మహిళలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల నరేందర్ గౌడ్, మాదు సత్యం గౌడ్, వట్టికూటి రామారావు గౌడ్, సుధగాని హరి శంకర్ గౌడ్, రాయబండి పాండురంగ చారి, శ్రీనివాసరావు, సత్తురి పుష్ప నీల గౌడ్, పొలగోని శ్రవణ్ కుమార్, దేగల రమదేవి తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే సర్వే నంబర్ 130 భూమి పట్టా భూమి అని రికార్డులతో సహా నిరూపించండి

**పక్కా ఆధారాలతో ఇది ప్రభుత్వ భూమి అని నిరూపిస్తాం...!!!**

**సవాల్ విసిరిన బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్షాద్**



తాండూర్ ప్రతినిధిఏప్రిల్ 18 (నగర నిజం): వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 130లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై బిఆర్ఎస్ పార్టీ ఫైర్ బ్రాండ్ లీడర్, సామాజిక కార్యకర్త, ప్రస్తుత మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బహిరంగ సవాల్ విసిరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"సర్వే నంబర్ 130లో ఉన్న భూమి నిస్సందేహంగా ప్రభుత్వ భూమి.కొంతమంది ప్రభావశీలులు చట్టాలను తమ కాళ్ల కింద పెట్టుకుని, అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అక్రమంగా ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇది కేవలం ఆక్రమణ కాదు... ప్రజల ఆస్తిని దోచుకోవడమే" అని మండిపడ్డారు."దమ్ముంటే ఆ భూమి పట్ట భూమి అని రికార్డులతో సహా నిరూపించండి. మేము మాత్రం పక్కా ఆధారాలతో ఇది ప్రభుత్వ భూమి అని నిరూపిస్తాం" అని సూటిగా సవాల్ చేశారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యంగా వెల్లడిస్తూ..."ఈ భూమి ప్రభుత్వ భూమి అని నిరూపించే అన్ని సంబంధిత డాక్యుమెంట్స్ ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ కి అధికారికంగా సమర్పించడం జరిగింది. అయినప్పటికీ చర్యలు చేపట్టడంలో ఆలస్యం అవుతుండటం విచారకరం" అని తెలిపారు.అలాగే ఆయన హెచ్చరిస్తూ --"ప్రభుత్వ భూములను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు. అవసరమైతే పీడీ యాక్ట్ (గూణ-చాష్) కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని అన్నారు. మరోవైపు అక్రమాలకు పాల్పడేవారినిఏ మాత్రం ఉపేక్షించేది లేదని, ఎంత పెద్ద వ్యక్తి అయినా చట్టం ముందు తలవంచాల్సిందే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు."ఈ అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న అసలు దోషులను బయటపెడతాం. ఎవరి ప్రమేయం ఉన్నా ప్రజల ముందు నిలబెడతాం. అధికారుల సహకారం ఉన్నట్లు తేలితే వారిపైనా చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చేస్తాం" అని స్పష్టం చేశారు."ప్రభుత్వ భూములు కాపాడటం మా బాధ్యత మాత్రమే కాదు... మా సంకల్పం.తాండూర్ పట్టణంలో ఎక్కడైనా అక్రమాలు జరిగితే అక్కడే అడ్డుకుంటాం. ప్రజల హక్కులను రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదు" అని గట్టిగా హెచ్చరించారు.చివరగా ఆయన మరోసారి బహిరంగ సవాల్ విసురుతూ –"మేము సాక్ష్యాలతో సహా ఈ భూమి ప్రభుత్వ భూమి అని నిరూపిస్తాం.మీరు దమ్ముంటే పట్టా భూమి అని నిరూపించండి. నిజం ఎవరితో ఉందో ప్రజల ముందు బయటపడుతుంది. అక్రమాలకు ముగింపు పలికే వరకు మా పోరాటం ఆగదు" అని తెలిపారు.

# మిధాని కాలనీ అభివృద్ధికి ఎమ్మెల్యేను కలిసిన కాలనీ వాసులు -- సమస్యల పరిష్కారానికి హామీ

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**హయత్‌నగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్**



హయత్‌నగర్, ఏప్రిల్ 18 (నగర నిజం): మిధాని కాలనీ అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని కోరుతూ కాలనీ వాసుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిశారు. హయత్‌నగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు రోడ్ నెం. 2/హెచ్ లో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో రహదారి దెబ్బతింటోందని, వెంటనే సీసీ రోడ్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలనీలో మిగిలిన రోడ్లన్నింటినీ పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఇక రోడ్ నెం. 3లో ఉన్న ప్లే గ్రౌండ్ అభివృద్ధి విషయమై కూడా ఎమ్మెల్యేతో చర్చించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, ఆ ప్రాంగణ అభివృద్ధికి భారీగా (సుమారు రూ.5 నుంచి 10 కోట్లు) నిధులు అవసరమవుతాయని పేర్కొన్నారు. స్వయంగా పరిశీలించి, దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యాదిరెడ్డి, సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మధు, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

19 ఆదివారం,ఏప్రిల్,2026

# 12వ రోజు ఫాగ్గింగ్ కార్యక్రమం -- చైతన్యపురిలో బిఆర్ఎస్ సేవా కార్యక్రమాలు కొనసాగింపు





ఎల్బీనగర్, ఏప్రిల్ 18 (నగర నిజం): దోమల నివారణలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఫాగ్గింగ్ కార్యక్రమం 12వ రోజుకు చేరుకుంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి సొంత నిధులతో ఫణిగిరి కాలనీ, న్యూ మారుతి నగర్, వినాయక్ నగర్, సత్యనారాయణపురం ప్రాంతాల్లో ఫాగ్గింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తాను అందుబాటులో లేకపోయినా, తన తరపున కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు, యువనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కాలనీలో సమన్వయంతో ఫాగ్గింగ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జలంధర్, నరేష్, శ్రీధర్, గణేష్, నాగరాజు, హరీష్, మహేష్, చింటు, సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీసీ రోడ్డు పనుల పరిశీలన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచనలు

**తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



ఎల్బీనగర్, ఏప్రిల్ 18 (నగర నిజం): శ్రీ వీరాంజనేయ కాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు లెవెల్స్ సరిగా ఉండేలా చూసుకోవడంతో పాటు, కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ పడకుండా, సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ శివ శంకరయ్య, కార్యవర్గ సభ్యులు ఫణిందర్, సాయి శ్రీవత్సవ, సుధాకర్, రామమూర్తి, అశోక్ కుమార్, చక్రవర్తి, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పవన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు సురేష్ కుమార్, ఎస్సీ మోర్చా సెక్రటరీ దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిస్తే సహించేది లేదు వనపర్తిలో భగ్గుమన్న నిరసన.





వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 18 పార్లమెంట్ వేదికగా తెలంగాణ ఏర్పాటును అవమానపరిచేలా బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద లక్కాకుల సతీష్ నేతృత్వంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది.తేజస్వీ సూర్యతో పాటు, తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో విఫలమైన రాష్ట్ర బిజెపి ఎంపీల దిష్టిబొమ్మలను నిరసనకారులు దహనం చేశారు.ఈ సందర్భంగా లక్కాకుల సతీష్ గారు మాట్లాడుతూ, 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి, ప్రాణ త్యాగాలను గౌరవిస్తూ సోనియా గాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అమరవీరులు ఉద్యమకారుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం తల్లి సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అలాంటి పవిత్రమైన తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచే విధంగా పార్లమెంటులో తేజస్వి కించపరిచే విధంగా మాట్లాడితే మన తెలంగాణ బిజెపి ఎంపీలు మంత్రులు ఆయనకు మద్దతుగా చప్పట్లు కొట్టారు ఇలాంటి దరిద్రపు ఎంపీలు మన తెలంగాణకు అవసరమా సిగ్గు శరం మానం మర్యాద ఏదైనా ఉంటే బీజేపీ ఎంపీలారా తక్షణం తేజస్వి తో క్షమాపణ చెప్పించండి లేదా తెలంగాణ ఉద్యమకారులు తిరగబడడం కాయంతెలంగాణ బిజెపి అధ్యక్షుడు మాట్లాడుతూ ఆయన ఏమి తప్పు మాట్లాడలేదు అన్నారు బుద్ధిలేని అధ్యక్షుడా నీకు హిందీ రాకపోతే ఎవరితోనో అడిగి తెలుసుకోండి తెలుసుకొని ఎంబటె తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పండి మీరు మహిళా బిల్లు పెట్టినట్టు ప్రతిపక్షాలు దానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్టు సిగ్గులేకుండా చెప్పుకుంటున్న మీరు ఏం తటికైనా దిగజారుతారు అనే విషయం తెలంగాణ ప్రజలకు భారతదేశ ప్రజలకు అర్థమైన రోజు మిమ్మల్ని అక్కడ ఏదైతే తేజస్వి మాట్లాడారో ఆ దేశానికి పరిస్థితి సమీపంలోనే ఉంది జాగ్రత్తడీలిమిటేషన్ ను అడ్డుపడి సౌత్ ఇండియా కు అన్యాయం జరగకుండా ఆపిన మన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి అదేవిధంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కి తెలంగాణ ప్రతిపక్షంలో ఉన్న నాయకుడు కేటీఆర్ కి పరీక్ష రావు కి ఉద్యమౌతుందనాలు సౌత్ ఇండియాకు అన్యాయం జరుగుతే పార్టీలు పక్కకు పెడతాం నార్త్ ఇండియా దొంగలను తరిమికొడతాం.ఈ కార్యక్రమం లో లక్కాకుల సతీష్ , బాపంపల్లి వెంకటేష్ , బోయ మురళి ,రాజా నర్సింహ , జిల్లా ఆర్టీఏ సభ్యులు జహాగీర్, మార్కెట్ డైరెక్టర్ లతీఫ్ , సూరి ,అయూబ్ ఖాన్ , వసీం , ఇర్ఫాన్ , పాషా ,యదిగిరి జయానంద్ , తిరుపతి , కందికొండ శ్రీను బురనుద్దీన్ ,వినోద్ చారి ,షేక్ బషీర్, మన్సూర్ , అస్లాం ,ఆర్టీ కిరణ్ ఫాజిల్ , వక్ఫ్ బోర్డు సభ్యులు సలీం , ఎం ఎస్ యు ఐనాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , అబ్రార్ , నరేష్ , మతీన్ ,రాజు , అశోక్ , అమర్ , యాసిన్ , శరత్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు**






వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 18 శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల నిర్వహణపై హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వారం రోజులపాటు ప్రతిరోజు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అన్ని జిల్లాల్లో వ్యవసాయ శాఖ పరిధిలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను పక్కాగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన ఏప్రిల్ 20వ తేదీన జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. రెండో రోజు విద్యార్థులకు టాలెంట్ ఫెస్టివల్ పేరుతో క్విజ్, డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మూడో రోజున అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో ఏమైనా మరమ్మతులు చేయాల్సి ఉంటే వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. నాలుగో రోజున విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. తదుపరి రోజుల్లో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సమ్మర్ క్యాంప్స్, బడిబాట కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు తమ పరిధిలోని వసతిగృహాల ప్రిన్సిపల్స్, వార్డెన్ లకు తగు సూచనలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా అధికారులు అందరూ సంక్షేమ వసతి గృహాలను సందర్శించి కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యమ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, సిపిఓ హరికృష్ణ, వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఇతర సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సాయం అండగా ఉంటామని హామీ

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్**



**కల్వకుర్తి: నగర నిజం ఏప్రిల్ 18 నియోజకవర్గం,కల్వకుర్తి మున్సిపాలిటీకి,సుభాష్ నగర్ చెందిన ఆర్యవైశ్య కారుపాకుల వరుణ్ తేజ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఆర్య వైశ్య సంఘం నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం 5000/- అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం,ఆర్య వైశ్య సంఘం కల్వకుర్తి మండలం అధ్యక్షులు గంధం ప్రసాద్, ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకుడు దాచపల్లి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్ , టిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ సాదిక్,కనుక సత్యనారాయణ,షకీల్, ఆర్య వైశ్య సంఘం నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్ గుప్తా, పోల నరేష్, ఆకారం శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

19 ఆదివారం,ఏప్రిల్,2026

# తెలంగాణ ఏర్పాటుపై- పార్లమెంట్ సభ్యుడు తేజస్వి వ్యాఖ్యలు దురదృష్టకరం

**తెలంగాణ బిల్లు పైన ఎంపీ రఘువరన్దన్ రావు వ్యాఖ్యలు తెలంగాణ సమాజాన్ని అవమాన పరుస్తున్నాయి.**

**తక్షణమే ఎంపీలు తేజశ్రీ సూర్య మరియు రఘునందన్ రావు తెలంగాణ సమాజానికి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన.**

**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**




మిరుదొడ్డి మండలం , ఏప్రిల్,18,(నగర నిజం): మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ పార్లమెంటులో తేజస్వి సూర్య తెలంగాణ విభజనపై చేసిన వ్యాఖ్యలు పాకిస్తాన్ తో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.తెలంగాణపై విషం చిమ్మే వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని,ఇది తెలంగాణ ప్రజ ఆత్మగౌరవాన్ని అవమానించే చర్య అని అన్నారు.అలాగే ఈరోజు ఓ టీవీ ఛానల్ లో మెదక్ పార్లమెంట్ సభ్యుడు 2014లో ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ రీగాని స్టేషన్ ఆగస్టు 2014పై తప్పుడు వ్యాఖ్యలు చేయడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని తీవ్రంగా విమర్శించారు.అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి రూపొందించిన చట్టాన్ని తప్పుగా మాట్లాడడం వెనుక ఉన్న ఉద్దేశ్యం ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు.బీజేపీ పార్టీకి మొదటి నుంచే తెలంగాణపై ద్వంద్వ వైఖరి ఉందని, 1999లో కాకినాడలో "ఒక ఓటు -- రెండు రాష్ట్రాలు" అని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణను పక్కన పెట్టి మూడు రాష్ట్రాలను ఇచ్చిన చరిత్రను ప్రజలు మరచిపోలేదని అన్నారు.అదే పార్లమెంట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ విభజనపై చేసిన తల్లిని చంపి, బిడ్డను బతికించారు చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. బీజేపీ పార్టీ తెలంగాణపై అసలు వైఖరి ఏమిటో ప్రజలకు స్పష్టమవుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ అప్పట్లో ఆంధ్రప్రదేశ్లో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పరచిందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సి.డబ్ల్యూ.సి తీర్మానం, ప్రణబ్ ముఖర్జీ కమిటీ, అలాగే యూపీఏ ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీ ద్వారా ప్రతి వర్గంతో సంప్రదింపులు జరిపి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు.12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమి చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు.తెలంగాణ ప్రజల ఆశయాలతో ఏర్పడిన రాష్ట్రంపై విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తే, ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు వెంటనే తెలంగాణ సమాజానికి మరియు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే తేజస్వి సూర్య కూడా తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్, లక్ష్మీనగర్ సర్పంచ్ వజ్జాపల్లి రాజు,నేరెళ్ల కిష్ట గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజాసమక్షలు తీరాలంటే సిపిఐ పార్టీతోనే సాధ్యం




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,18,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలో సిపిఐ పార్టీ చేపట్టిన ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ లోని పలు వీధుల్లో తిరుగుతూ ప్రజాసమక్షలు తెలుసుకుంటూ ప్రజాసమక్షల పైన అల్పెరుగని పోరాటం చేసేది కేవలం సిపిఐ పార్టీని అలాగే ఎల్లవేళలా ప్రజాసమక్షల పై పోరాటం చేసే 100 సంవత్సరాలు నిండిన సిపిఐపార్టీని ప్రజలుఆదరించాలని కోరడం జరిగినది, అందులో భాగంగా సామాజిక నిధి సేకరణ చేపట్టడం జరిగింది ప్రజలు ఇచ్చే ప్రతి రూపాయి ప్రజా పోరాటాలకి వినియోగపడుతుందని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ, మండల సహాయ కార్యదర్శి మొట్ట శ్రీను, సిపిఐ పార్టీ నాయకులు వెంకట చారి నర్సింలు, బాలునర్సు ,తదితరులు పాల్గొన్నారు

## కాయకల్ప ప్రమాణాలతో ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందించాలి

**డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ డి .సి. ఎస్ నిజామాబాద్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,18,(నగర నిజం): గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కాయకల్ప కార్యక్రమం అమలును పరిశీలించేందుకు కాయకల్ప వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ డి సి ఎస్ నిజామాబాద్ శనివారం రోజున గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ మరియు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణం, ఓపీ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, ప్రసూతి విభాగం, అత్యవసర విభాగం, ల్యాబ్, ఫార్మసీ, శౌచాలయాలు, వంటశాల, తాగునీటి సదుపాయాలు తదితర విభాగాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. రోగులు ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి చికిత్స పొందే వరకు ప్రతి దశలో సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా వార్డులు, బెడ్లు, బెడ్‌షీట్లు, శౌచాలయాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలను రంగుల బిన్‌లలో వేరు చేసి నిబంధనల ప్రకారం సురక్షితంగా తరలించాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్య పరికరాల వినియోగం, శుద్ధి చేసిన తాగునీరు, పారిశుధ్య సిబ్బంది పనితీరును సంతృప్తికరంగా ఉందని కొనియాడినారు. కాయకల్ప మార్గదర్శకాలు కనుగొనగా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.రోగులు, వారి బంధువులు ఆసుపత్రిలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా సహాయక సిబ్బంది మర్యాదపూర్వకంగా స్పందించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. కాయకల్ప ప్రమాణాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తే ఆసుపత్రి సేవల్లో మెరుగుదలతో పాటు ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ తనిఖీల్లో డాక్టర్ శ్రీనివాస ప్రసాద్. డి. సి. ఎస్. నిజామాబాద్ డాక్టర్ రాజ్ కుమార్ రాజు, ఇబ్రహీంపట్నం సూపరింటెండెంట్, గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ శ్రీధర్ ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రణితి వైద్య సిబ్బంది నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ ఫార్మసీ ఆఫీసర్ విమల ఎఫ్సిబా, శ్రీనివాస చారి, మోహన్ బండారి, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్స్ మేహరాజ్ భాను, రజిత, హెడ్ నర్సెస్, జగదాంబ ఉమామహేశ్వరి వకుల దేవి, నిర్మల. పుష్ప. హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, కృష్ణవేణి, ఇమ్యునైజేషన్ డిపార్ట్మెంట్ లతా, కనుక లక్ష్మి, భారతమ్మ ,ఈ .సీ.జీ టెక్నీషియన్ రాజు ఆరోగ్యశ్రీ ఇన్చార్జి సురేందర్ ,సంతోష్, కనకయ్య, పారిశుధ్య విభాగ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## వేల్జాల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి




కల్వకుర్తి: నగర నిజం ఏప్రిల్ 18 తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామం లో మక్కలు, వరి, వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ద్వారా కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది, కావున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని కోరారు రైతులు దళారులను మాటలను నమ్మి మోసపోకుడాదు చెప్పారు. ఎవరైనా రైతులు సన్నవర్ పండించినవారు ఉంటే పడకల్ కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో మాజీ చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ కున రవికుమార్ మాజీ ఎం.పి.టి.సి లు ఎం అంబాజీ, బి సుధాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్, పిఎసిఎస్ గోదాం ఇన్చార్జ్ ఏన్. విజేందర్ రెడ్డి వార్డు సభ్యులు వి శేఖర్, డి శ్రీశైలం, జి శ్రీరాములు,నాయకులు ఏ నరేందర్ గౌడ్,ఎస్ విజయ్ కుమార్, ఎండి యూసుఫ్, వి .వెంకటేష్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ ,ఏ పెంటయ్య గౌడ్, వి రాజు, టి ప్రకాష్ గౌడ్,ఆర్ భాస్కర్, పులిజాల విష్ణు, దుబ్బ నరేష్, కే యాదగిరి, దుబ్బ గణేష్ సి రమేష్, కే శ్రీకాంత్, రైతులు,సి.నరసింహారెడ్డి, సి అంజిరెడ్డి, బి బాలస్వామి, ఎం రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## "గడప లోపల కులం... గడప దాటితే హిందువులం" అనే నినాదంతో...







మలక్పేట్ ఏప్రిల్ 18 (నగర నిజం) మలక్‌పేట్ శాలివాహన నగర్‌లో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హిందువులు తమ స్వభాష, స్వ సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అలా జరిగినప్పుడే దేశంలో హిందువుల ప్రత్యేక గుర్తింపు బలపడుతుందని స్పష్టం చేశారు.ఇక నిర్వాహకులు మాట్లాడుతూ...హిందూ ఆవరణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.హిందువులు కట్టుబాట్లు, క్రమశిక్షణతో ఎలా జీవించాలో ఈ సమ్మేళనం ద్వారా వివరించామని చెప్పారు.అదేవిధంగా...ప్రతి నెల లేదా మూడు నెలలకు ఒకసారి అయినా హిందూ సమాజాన్ని మేల్కొల్పే కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.మొదట మన ఇంటి నుంచే సంస్కృతి, క్రమశిక్షణ ప్రారంభమవ్వాలని...అప్పుడే సమాజంలో మార్పు తీసుకురావడం సాధ్యమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## కుమ్మరికుంట కట్టపై రోడ్డు పనులకు ముందడుగు -- అధికారుల సర్వే నిర్వహణ

**ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో**

**రాష్ట్ర కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్**





హయత్‌నగర్, ఏప్రిల్ 18 (నగర నిజం): కుమ్మరికుంట చెరువు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కట్టపై బీటీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికార యంత్రాంగం కీలక చర్యలు చేపట్టింది. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్ర కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ సమన్వయంతో ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు కలిసి కుమ్మరికుంట కట్ట ప్రాంతంలో ప్రత్యక్షంగా సర్వే నిర్వహించారు. సర్వేయర్ జ్యోతి, ఆర్ఐ గీతా ఆధ్వర్యంలో కట్టపై రహదారి ఏర్పాటు అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కట్టపై బీటీ రోడ్డు నిర్మాణానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. పూర్తి స్థాయి నివేదికను త్వరలోనే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు వెల్లడించారు. చెరువు అభివృద్ధితో పాటు పరిసర కాలనీల రాకపోకలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల బస్తి, గాయత్రీ నగర్, వెంకటాద్రి నగర్, ఆదర్శనగర్, సాయి నగర్ కాలనీల నివాసులు పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు.ద

# ఎన్.పి.ఆర్.డి ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ - ఆది జనార్ధన్ నియామకం

**నియామక పత్రాని అందచేసిన : రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్**




వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 18 వనపర్తి జిల్లాలో యాదవ ఫంక్షన్ లో శనివారం నాడు దివ్యాంగుల స్నహాక సదస్సు సమావేశంలో వనపర్తి జిల్లాకు మండలం పానగల్ చెందిన,ఆది జనార్దన్ కి ఎన్.పి.ఆర్.డి ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ దేశంలో దివ్యాంగుల సామాజిక ఆర్థిక మరియు రాజకీయ సమానత్వం లక్ష్యంగా సాధనే ధైర్యంగా ఎన్.ఆర్.పి.డి –ఇండియా 'రూపుదిద్దుకుంది' దివ్యాంగుల హక్కుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో పరిష్కరిస్తారని అని అన్నారు, ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన ఎన్ పి ఆర్ డి –ఇండియా జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ . రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దస్తగిరి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మధు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ మా వనపర్తి జిల్లాలో దివ్యాంగులకు ఏ సమస్యలు వచ్చినా ముందుండి పోరాడి ఆ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.వనపర్తి జిల్లాలో యాదవ ఫంక్షన్ లో దివ్యాంగుల స్నహాక సదస్సు సమావేశంలో వనపర్తి జిల్లాకు మండలం పానగల్ చెందిన,ఆది జనార్దన్ గారికి ఎన్.ఆర్.పి.డి. ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ దేశంలో దివ్యాంగుల సామాజిక ఆర్థిక మరియు రాజకీయ సమానత్వం లక్ష్యంగా సాధనే ధైర్యంగా ఎన్ పి ఆర్ డి– ఇండియా 'రూపుదిద్దుకుంది' దివ్యాంగుల హక్కుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో పరిష్కరిస్తారని అని అన్నారు, ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన ఎన్ టి ఆర్ డి –ఐ ఎన్ డి ఐ ఏజాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్. రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దస్తగిరి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మధు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ మా వనపర్తి జిల్లాలో దివ్యాంగులకు ఏ సమస్యలు వచ్చినా ముందుండి పోరాడి ఆ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

# పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నిరసన

**- మండల ఐవోసి కార్యాలయం వద్ద టెంట్ వేసుకొని నిరసన**

**- ఆర్డీవో జయచంద్రా రెడ్డి కి వినతిపత్రం**



మెదక్ బ్యూరో: నగర నిజం , తూప్రాన్.తూప్రాన్ మండల రెవెన్యూ ఐఓసి కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో భాగస్వామ్య సంఘాలతో ప్రభుత్వ ఉద్యోగస్తుల టీజీఇజెఏసి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టి సమస్యలు పరిష్కరించాలని తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్ర రెడ్డి గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా జేఏసీ కో కన్వీనర్ ప్రదీప్ కుమార్, రెవిన్యూ అధికారుల మెదక్ జిల్లా సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీల సంఘం జిల్లా అధ్యక్షులు సంతోష్ , మండల ఎంఈఓ పార్వతీ సత్యనారాయణ, కోటి నర్సింగరావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల విడుదల ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు ?700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్డ్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకు పోతున్నాయి. కావున ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే ఏక మొత్తంగా విడుదలచేసి పెన్షనర్స్ కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలి. ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరు ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉపకమిటీ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నప్పటికీ దీన్ని వెంటనే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలుమార్లు టి.జి.ఇ.జె.ఏ.సి తో జరిపిన సమావేశాలలో చెబుతున్నప్పటికీ అమలు కావడంలేదు. దీనిపల్ల ఉద్యోగులు పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఇ.హెచ్.ఎస్ స్కీం విధి విధానాలను వెంటనే రూపొందించి, మే1వ తేదీ నుండి ఉద్యోగులు మరియు పెన్షనర్లకు వైద్య సేవలు అందేంచేలా తక్షణ చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఓపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం ఓపిఎస్ ను పునరుద్ధరణ చేయాలన్నారు. 2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పాత పెన్షన్ స్కీం ఓపిఎస్ ను అమలు చేయాలి. పైన తెలిపిన (4) ప్రధాన డిమాండ్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న (64) అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఇన్ని రక్షణ కార్యక్రమానికి వివే శాఖల ఉద్యోగులు ఉపాధ్యాయులు మరియు కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీటీయూ స్టేట్ జనరల్ సెక్రటరీ అరికెల వెంకటేశం, టిపిటీఎఫ్ జిల్లా నాయకులు సాయిబాబా, ముత్యాలు గౌడ్, పోట్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో 2 కిలోల బంగారం పట్టివేత

**ముంబాయి నుండి హైదరాబాద్ వచ్చిన నిందితుడి నుండి 1990 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న సీఐఎస్ఎఫ్**

**నిందితుడిని కస్టమ్స్ అధికారులకు అప్పగింత**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 18(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో సుమారు రెండు కిలోల బంగారం పట్టుబడడం కలకలం రేపింది. నిందితుడి నుండి 2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న సీఐఎస్ఎఫ్ అధికారులు.... అతన్ని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.... శనివారం నాడు ముంబాయి నుండి ఇండిగో విమానంలో హైదరాబాద్ వచ్చిన కార్తీక్ షా అనే ఓ ప్రయాణికుడి లగేజీ బ్యాగ్ ను స్కానింగ్ చేసిన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అతని బ్యాగులో 1990 గ్రాముల బంగారాన్ని గుర్తించారు. ఈ మేరకు బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్న సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది.... అతన్ని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు. అదేవిధంగా ఈ వ్యవహారంపై సంబంధిత ఆదాయ పన్ను శాఖ అధికారులకు సైతం సమాచారం అందించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు.... బంగారం అక్రమ రవాణా కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# తూప్రాన్ కేజీబీవీలో ఎస్పీడీ ఆకస్మిక తనిఖీ



మెదక్ బ్యూరో, 18 ఏప్రిల్ 2026 (నగర నిజం) :తూప్రాన్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీలో తెలంగాణ విద్యాశాఖ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.తనిఖీలో భాగంగా మాడ్యులర్ కిచెన్ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీడీ అక్కడి యంత్రాల పనితీరును స్వయంగా తెలుసుకున్నారు. యంత్రాల వినియోగ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కిచెన్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని తగిన వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం 9వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి భవిష్యత్తులో చదువు కొనసాగింపు, వ్యక్తిత్వ వికాసంపై సూచనలు అందించారు. విద్యార్థులకు అందుతున్న ఆహార మెనూను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. కేజీబీవీలలో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, మార్పుల గురించి వివరించారు.తరువాత నిర్వహించిన సిబ్బంది సమావేశంలో ఐఓఈ కేంద్రాలకు విద్యార్థులను పంపించే అంశంపై వివరాలు సేకరించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థులు సాధించిన ఫలితాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కీర్తన 492 మార్కులు, శిరీష 485 మార్కులు, మానస 951 మార్కులు, మధుమిత 953 మార్కులు సాధించినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ మధుసూదన్, మనోహరాబాద్ ఎంఈఓ వెంకటస్వామి, కేజీబీవీ ప్రత్యేక అధికారి గౌతమి, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీడీకి శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# కేజీబీవీ తూప్రాన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు సిబ్బంది ఎస్పీడీకి ధన్యవాదాలు

**గతం తప్పిదాలు చేయకూడదు....**

**అధికారులను నిలదీసిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్**



మెదక్ బ్యూరో :నగర నిజం :జిల్లా ఏప్రిల్ 02 ప్రతినిధిమెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ లో ప్రజాప్రాణాలిక 99 రోజుల్లో భాగంగా అధికారులు పాల్గొన్నారు మున్సిపల్ హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ వేదాంత్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా టి పి ఓ పావని రావు మేనేజర్ శ్రీకాంత్ వార్డు సమస్యల గురించి కౌన్సిలర్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ వార్డులోని అనేక సమస్యలు ఉన్నాయని దానికి ప్రజలు సహకారం కూడా ఉండాలని శానిటైజర్ 100% ఉండాలని అలాగే మన వార్డ్ యొక్క పరిశుభ్రత ఉంచుకోవాలని ప్లాస్టిక్ అనేది నిషేధించాలని అలాగే అధికారులకు ఇందిరమ్మ ఇళ్ల గురించి పింఛన్ల గురించి సూచించారు కొత్త పింఛన్లకు అప్లికేషన్ పెట్టుకోవాలని గతంలో అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకు మంజూరయ్యాఅని కొన్ని పెండింగ్లో ఉన్నాయని అవి కూడా పరిష్కరించే విధంగా అధికారులకు అడుగుతానని తెలిపారు అలాగే వార్డులోని కొన్ని సమస్యలు ఉన్నాయని వర్షాకాలము ఇళ్లలోకి నీళ్లు వస్తాయని మ్యానువలు రిపేరు ఉన్నాయని దానికి ముందు చర్యలుగా తీసుకోవాలని అధికారులకు తెలిపారు రోడ్డు వేసి రెండు నెలలు గడుస్తున్న స్పీడు బ్రేకులు వేయలేదని అధికారులను నిలదీశారు వచ్చే ఎజెండా లో వేసవికాలంలో భాగంగా బోరు వెయ్యాలని కొన్ని వీధి దీపాలు రిపేర్ లో ఉన్నాయని కొన్ని కొత్తవి ప్రతిపాదించారు టిపిఓ పావని మాట్లాడుతూ వార్డులోని సమస్యలు పరిష్కరించుకునే విధంగా మీ వార్డు కౌన్సిలర్ గారి దృష్టికి తీసుకురావాలని అలాగే ఇంటి పన్ను కూడా 100% టాక్స్ పే చెయ్యాలని అప్పుడే మన వార్డు అభివృద్ధి అవుతుందని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ప్రభుత్వ పథకాలు ఇంద్రమ్మ ఇల్లు కొత్త పింఛన్లు రేషన్ కార్డులు అటువంటి పథకాలు అందరు వినియోగించుకోవాలని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్బీనగర్ సిరీస్ రోడ్ లో ఘనంగా శ్రీ సాగర్ ఫుడ్స్ ప్రారంభోత్సవం






ఎల్బీనగర్/ నగర నిజం : ఎల్బీనగర్ కామినేని చౌరస్తా నుండి సిరీస్ రోడ్ లో కర్ణాటక బ్యాంక్ (పాత శ్రీరాల ఫంక్షన్ హాల్ బిల్డింగ్ లో) ముత్తూట్ ఫైనాన్స్ పక్కన ప్రొప్రైటర్ శ్రీహర్ష నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాగర్ ఫుడ్స్ శనివారం నాడు ఎంతో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ మాట్లాడుతూ మావద్ద టిఫిన్స్, చాట్ ఐటమ్స్, ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్ ఎంతో రుచిగా సుచి శుభ్రతతో అనుభవజ్ఞులైన చెఫ్స్ తో అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. ఉదయం టిఫిన్స్ ఉంటాయని, మధ్యాహ్నం నుండి చాట్ ఐటమ్స్, ఫాస్ట్ ఫుడ్ లభిస్తున్నట్లు పేర్కొన్నారు. రుచికరమైన వంటకాలను అందించడమే లక్ష్యంగా ఇక్కడ ఈ శ్రీ సాగర్ ఫుడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒకటి నుండి రెండు కిలోమీటర్ల పరిధిలోపు ఉచిత హోమ్ డెలివరీ చేస్తామని అన్నారు. త్వరలోనే స్విగ్గి, జొమాటోలో కూడా తమ ఫుడ్ ను ఆర్డర్ చేసుకోవచ్చని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 6302018344 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.



# జీవ దయ మిత్ర మండలి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం





బేగం బజార్, ఏప్రిల్ 19, (నగర నిజం) : వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జీవ దయ మిత్ర మండలి ఆధ్వర్యంలో వైశాఖ అమావాస్య సందర్భంగా జిన్సీ చౌరస్తా వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వేడిమిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని మజ్జిగ అందించి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలేష్ వాణియా, మండలి అధ్యక్షురాలు సరస్వతి బాయి రాఠీ, కాంతా బాయి కాకడా, సుశీల బాయి ముండ్డా, లక్ష్మీకాంతా కాబ్రా, సర్లా భహడ్, ఓంప్రకాశ్ రాఠీ, గోవర్ధన్ రాఠీ, మంగళా రాఠీ, జయశ్రీ సుదర్శన్, రోషన్ లాల్ చౌధరి, మాంగీ బాయి చౌధరి, లీలాదేవి తోష్ణీవాల్, పుష్పా బాయి వర్మా, దివ్యా రోఢా, లీలావతి జోషి, కాంతా బాయి తివారి, ఛాయా రాఠీ, ప్రేమా బాయి దాయమా, తారా రాఠీ, సునీతా రాఠీ, సి.ఏ గోవింద్ రాఠీ, గోపాల్ రాఠీ, జాన్హవీ రాఠీ, సప్నా చితలాంగి, రాఖీ కౌశిక్, ఉపాసనా కౌశిక్, లతా లాహోరీ, లతా మిశ్రా, ప్రభా సోనీ, అజిత్ కుమార్ జైస్వాల్, రాధాకిషన్ బాగ్గడ్, సందీప్ కుమార్ బాహేటీ, గీతా బాహేటీ, పుష్పా భాంగడియా, సరోజ్ దరక్, అంకిత్ దరక్, నిఖిల్ తోత్లా, దుర్గా శర్మా, గీతా బాయి వర్మా, సని బాహేటీ, సతీష్ కుమార్ బాహేటీ, ఆనంద్ చౌకడా, పియుష్ జైన్, గోపీకిషన్ చౌకడా, రూపేష్ కాకడా, గోపాల్ కాకడా, తారా హేడా, పవన్ కుమార్ ముండ్డా, సరితా ముండ్డా, పూజా బంగ్, శరద్ బంగ్, డాక్టర్ జితేంద్ర కౌశిక్, నిర్మల్లా కౌశిక్, హేమా కాకడా, ఆర్తీ కాకడా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వేసవి కాలంలో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.



# అబ్దుల్లాపూర్ మెట్‌లో చలివేంద్రం ప్రారంభం




అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 19, (నగర నిజం) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో ఎస్ ఎల్ జి రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని జింక వెంకటేష్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జింక వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎండాకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం అత్యవసరమని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రయాణికులు, స్థానికులు తాగునీటి సమస్య నుంచి కొంత ఉపశమనం పొందనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జింక నరేష్ ముదిరాజ్, కావలి జంగయ్య ముదిరాజ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, జింక యాదగిరి ముదిరాజ్, జింక గోవర్ధన్ ముదిరాజ్, నాగరాజ్ గౌడ్, శంకర్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న నూతనకల్ ప్రజాప్రతినిధులు

## అనాథ మహిళకు అంతిమ సంస్కారం



మేడ్చల్ ఏప్రిల్ 18 నగరం (నిజం) : సమాజంలో బంధుత్వాల కంటే మానవత్వమే మిన్న అని నూతనకల్ గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు నిరూపించారు. దిక్కులేని స్థితిలో మరణించిన ఒక అనాథ మహిళకు తామే అందరమై ఉండి అంతిమ సంస్కారాలు నిర్వహించి తమ ఉదారతను చాటుకున్నారు.

**వివరాల్లోకి వెళ్తే..**

నూతనకల్ గ్రామంలో బాలమ్మ అనే అనాథ మహిళ గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. అనారోగ్య కారణాలతో ఆమె శనివారం కన్నుమూశారు. ఆమెకు బంధువులెవరూ లేకపోవడంతో, మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించే వారు కరువయ్యారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తక్షణమే స్పందించారు.

**ముందుకు వచ్చిన నేతలు:**

కౌన్సిలర్లు సద్ది సురేష్ రెడ్డి, భాస్కర్ వేణు, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ యూనిస్ పాషా, మాజీ సర్పంచ్ కవితా జీవన్, మాజీ వార్డు మెంబర్ భూషణం, అలాగే మహేందర్ రెడ్డి, సురేష్ చారి, పద్మారావు, హనీఫ్, జాంగిర్ మరియు ఇతర గ్రామస్థులు కలిసి మానవతా దృక్పథంతో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. హిందూ సంప్రదాయ పద్ధతిలో బాలమ్మ అంతిమ యాత్రను నిర్వహించి, ఆమెకు గౌరవప్రదమైన వీడ్కోలు పలికారు.

**గ్రామస్థుల హర్షం:**

రక్త సంబంధీకులు ఎవరూ లేకపోయినా, ఊరి పెద్దలే బంధువులై ఆమెకు తలకొరివి పెట్టి అంత్యక్రియలు పూర్తి చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మనిషి పుట్టుకకు సార్థకత తోటి మనిషికి సాయపడటమే" అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ ఘటన నూతనకల్ గ్రామస్తుల మధ్య ఉన్న ఐక్యతను, మానవత్వాన్ని మరోసారి చాటిచెప్పింది.